క్లుప్తంగా

మిత్రుడికి చేయూత



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మంద జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా విషయం తెలుసుకున్న మృతుడి కుమారుడు సురేష్‌తో పాటు 2005–06లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు శనివారం సురేష్‌ను, బాధితులను పరామర్శించారు. అనంతరం రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు.

ఫంక్షన్ హాల్ కూల్చివేత



ఐనవోలు : మండలంలోని పంథిని గ్రామంలో అనుమతి లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను శనివారం పంచాయతీ అధికారులు కూల్చివేశారు. కార్యదర్శి మాలతీ తెలిపిన కథనం ప్రకారం.. పంథిని శివారు నల్లమారెమ్మ వాగు ఒడ్డున అనుమతి లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మించారు. నిర్మాణదారుకు పలుమార్లు నోటీసులు అందించిన స్పందించక పోవడంతో కోర్టు ఆదేశాల మేరకు బందోబస్తు మధ్య తొలగించినట్లు తెలిపారు. డీఎల్‌పీఓ గంగా భవాని,ఎంపీఓ రఘుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రాజేశ్‌కు దళితరత్న అవార్డు



ధర్మసాగర్ : మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేశ్ దళితరత్న అవార్డుకు ఎంపికైనట్లు ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ప్రకటించారు.హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాజేశ్ అవార్డును స్వీకరించారు.

మెగా వైద్యశిబిరానికి స్పందన



కమలాపూర్ : కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి చేపట్టిన స్వస్థ్ నారీ..సశక్తి పరివార్‌లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక మెగా వైద్యశిబిరం నిర్వహించారు. స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, పిల్లల వైద్య నిపుణులు ఆయా విభాగాల్లో 95 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ నాగరాజు, స్త్రీల వైద్య నిపుణురాలు అక్షర, జనరల్ ఫిజీషియన్ అఫ్రీన్, పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ విశ్వప్రశాంత్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ఢీ..

● మహిళలకు గాయాలు

పరకాల : రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలైన సంఘటన పరకాల అంబేడ్కర్ సెంటర్ సమీపంలోని భూపాలపల్లి రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. గిద్దెముత్తారం నుంచి పరకాల వైపు వస్తున్న బస్సును వెనుకాల వస్తున్న బస్సును ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలు కాగా..స్థానికులు 108 సిబ్బంది పరకాల సివిల్ ఆస్పత్రికి తరలించారు.

ఆగి ఉన్న గ్రానైట్ లారీని ఢీ కొట్టిన ఆటో..

ఐనవోలు : ఆగి ఉన్న గ్రానైట్ లారీని ఆటో ఢీకొట్టిన సంఘటన మండలంలోని వరంగల్–ఖమ్మం రహదారి పంథిని శివారులో చోటు చేసుకుంది. లారీ ఎయిర్ బ్రేక్ కావడంతో రోడ్డుపై డ్రైవర్ నిలిపివేశాడు. ఈ క్రమంలో వర్ధన్నపేట నుంచి వరంగల్ వైపునకు వెళ్తున్న ఆటో రోడ్డుపై ఆగి ఉన్న లారీని గమనించకుండా వెనకనుంయి ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామానికి చెందిన పెండ్లి అనంతరెడ్డి తలకు గాయం కాగా రాయపురం అరవింద్ కాలుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి

శాయంపేట: చికిత్స పొందుతున్న రైతు మృతిచెందిన సంఘటన మైలారంలో జరిగింది. ఎస్సై పరమేశ్ కథనం ప్రకారం.. మైలారం గ్రామానికి చెందిన ఐతం తిరుపతి(48) వ్యవసాయం చేస్తు జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. తిరుపతి తనకున్న భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని పంటలు సాగుచేస్తున్నాడు. రెండేళ్లుగా పంటల దిగుబడి రాకపోవడం, పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో మనస్తాపం చెంది ఈ నెల 24న గ్రామశివారులోని నాగయ్యకుంట చెరువు వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు తిరుపతిని ప్రైవేట్ వాహనంలో ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య ఐతం సమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై పరమేశ్ తెలిపారు.

కాలనీలు జలమయం




సీసీ రోడ్లపై నిలిచిన వర్షపు నీరు



పెద్దాపూర్‌లో నేలకొరిగిన వృక్షం

వర్షాలకు అతలాకుతలం

● నడిచి వెళ్లేందుకు స్థానికుల అవస్థలు

● డ్రెయినేజీలు లేక ఇబ్బందులు

ఆత్మకూరు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో రోడ్లన్ని జలమయం అవుతున్నాయి. కాలనీల్లోకి నీరు రావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో తాళ్లవాడ, చర్చి రోడ్డు మార్గంలో సీసీ రోడ్ల పక్కన డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. మండలకేంద్రంలో పలువురి ఇళ్లలోకి నీరు చేరడంతో అవస్థలు పడుతున్నారు. జాతీయ రహదారి నుంచి గొల్లవాడ, యాదవసంఘం, గౌడ సంఘం కాలనీ వాసులు రోడ్లపై నీరు చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృపా ప్రార్థన మందిరం వెళ్లే రోడ్డు మార్గంలో ప్రజలు నడిచివెళ్లేందుకు నానా తంటాలు పడుతున్నారు. అలాగే పెద్దాపూర్‌లో కురిసిన వర్షాలకు శతాబ్దకాలం నాటి వేప చెట్టు నేలకొరిగింది. రోడ్లపై నీరు చేరి నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పర్యటించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

● పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్లికి వరంగా మారాయని, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆత్మకూరు, దామెర, నడికూడ, పరకాల పట్టణానికి చెందిన 111 మంది లబ్ధిదారులకు రూ.1.11కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క పరకాల నియోజకవర్గంలోనే 2,121 మందికి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 2,112 మందికి చెక్కులు మంజూరు చేశామన్నారు. పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి, పరకాల, ఆత్మకూరు, దామెర, నడికూడ మండలాల తహసీల్దార్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

'మెపా' వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్



మాట్లాడుతున్న పులి దేవేందర్

ఐనవోలు : స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యతను ఇస్తూ అత్యధిక స్థానాలు కేటాయించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్–తెలంగాణ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో పల్లె పల్లెకు మెపా కార్యక్రమంలో దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు జీఓలు విడుదల చేసిందని తెలిపారు. కక్కిరాలపల్లికి చెందిన కాటబోయిన నర్సయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను మెపా సభ్యులు పరామర్శించారు. నాయకులు పొన్నం రాజు, నీరటి రాజు, అల్లాడి రాజు, గ్రామ ముదిరాజ్ కుల సంఘం నాయకులు కాటబోయిన కుమారస్వామి, అన్నెపు కుమారస్వామి, గూబ వీరయ్య, కాటబోయిన యాదగిరి, రవి, సోమయ్య, గిరి, మహేందర్, యాకయ్య, రాజ్‌కుమార్, గోపాల్, అనిల్, మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్, నరసింహస్వామి, జయప్రకాశ్, భాస్కర్, కృష్ణ, ప్రశాంత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన పీచర రైతులు

వేలేరు : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండలంలోని పీచర గ్రామ రైతులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పీచర సబ్ స్టేషన్ పక్కనుంచి మద్దెలగూడెం వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా ఉండటంతో గ్రావెల్ వేయడానికి సరిపడా నిధులు మంజూరు చేయాలని, సాగునీటీ పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని రైతులు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే కడియం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జల్తారి సంపత్, దొడ్డ ఈశ్వరయ్య, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గట్టయ్య, స్థానిక రైతులు రాకేష్, అశోక్, గట్టయ్య, అంజయ్య, వెంకటేష్, కుమారస్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటు

● మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ధర్మసాగర్ : తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ అని పండుగపూట మహిళలకు ఇప్పటి వరకు చీరను పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మండిపడ్డారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పట్ల మహిషాసురుడయ్యాడని విమర్శించారు. ఎక్కడ కూడా ఆత్మీయత కనిపించదని, రాక్షస తత్వమే కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా లెక్కచేయడం లేదని, సుప్రీంకోర్టు తీర్పులు సైతం ధిక్కరిస్తున్నారని పేర్కొన్నారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో కూడా చెప్పలేకపోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కడియంకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రజలు ద్వేషిస్తున్నారన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొత్తం ఒక దౌర్భాగ్య ఎమ్మెల్యే చేతిలో ఉందని, కల్లబొల్లి మాటలు చెబుతూ ఇక్కడ యూరియా కొరత లేదని అబద్ధాలు చెబుతున్నాడని వివరించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జ్ కర్ర సోమిరెడ్డి, నాయకులు బొడ్డు ప్రభుదాస్, ప్రతాప్, లాల్ మమ్మద్, లక్క శ్రీను, రవీందర్, అశోక్ రెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధే ధ్యేయం



చెక్కు అందజేస్తున్న రవీందర్ గౌడ్

ఎల్కతుర్తి : పాలకవర్గ సభ్యులతో కలిసి సహకార సంఘాన్ని బలోపేతం చేసి లాభాల బాటలోకి తీసుకు వచ్చామని సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని విశాల సహకార సంఘం 71వ వార్షిక మహాసభ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకు ముందు సహకార సంఘం సీఈఓ. తిరుపతి వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌గౌడ్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఐదేళ్ల కాలంలో సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఇన్నేళ్లుగా ఏ ఒక్కరు రైతులకు బోనస్ అందించిన దాఖలాలు లేవన్నారు. తమ పాలకవర్గం మొట్టమొదటి సారి దసరా పండుగ బోనస్‌ను అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో 1,225 మంది సంఘం సభ్యులకు గాను రూ. 4.99లక్షలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రుణాలు తీసుకున్న సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించాలని కోరారు.సహకార సంఘం ఆవరణలో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయనున్నట్లు తీర్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినె సంతాజీ, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, పాలకవర్గ సభ్యులు ముప్పు మహేందర్, కాగితాల శ్రీనివాస్, ఐలయ్య, సంధ్య, సమ్మయ్య, రాజిరెడ్డి, కృష్ణమూర్తి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



పరకాల: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



ఆత్మకూరు: విగ్రహావిష్కరణలో పద్మశాలీలు



శాయంపేట: బాపూజీ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధుసూదన్



వేలేరు: నివాళులర్పిస్తున్న తహసీల్దార్ కోమి

పరకాల : ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాధనలో బాపూజీ పాత్ర అపూర్వమని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆర్టీసీ బస్ డిపో జంక్షన్ వద్ద శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పోపా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, నాయకులు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సుష్మాతో పాటు ఉద్యోగులు నివాళులర్పించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

కమలాపూర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు శనివారం కమలాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినపూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో మెండు రమేష్, ఆడెపు శ్రీకాంత్, బైరి సహదేవ్, బైరి శివానందం, బైరి రాజమౌళి, చేరాల కిషన్, చేరాల రోహిత్, గాజుల మల్లేశం, చందనాల నాగరాజు, పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

ఆత్మకూరు : మండలంలోని పెద్దాపూర్‌లో పద్మశాలి సంఘం పెద్దాపూర్, లింగమడుగుపల్లె గ్రామాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, మండల అధ్యక్షుడు వెల్దె వెంకటేశ్వర్లు, వేముల నవీన్, పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలకేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శాయంపేట : మాజీమంత్రి, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల మధుసూదన్.. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ.. తొలి, మలి దశ తెలంగాణ పోరాటంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హోదాల్లో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పరితపించారని గుర్తు చేశారు. సంఘం నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, బడుగు రవీందర్, బూర ఈశ్వరయ్య, చందనాల జనార్దన్, బడుగు సునీల్, అశోక్, దుంపేటి రమేష్, బాసని రాజు, వలస పృథ్వీ, దాసరి కుమారస్వామి, రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, భాస్కర్, రాజయ్య, ఉపేందర్, రామయ్య, మహేందర్, రాజు, సారంగపాణి, సత్యం, శ్రీనివాస్, జనార్దన్, రవి, నాగార్జున్, నాగారాజు, శ్రీనివాస్, వేణు, మహేష్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రలోని ప్రధాన కూడలిలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగరిడ సాంబయ్య.. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు దిడ్డి రమేష్, చిందం రవి, వడ్లెపల్లి శ్రీనివాస్, బాసని శాంతరవి, మార్కండేయ, మామిడి మారుతి, వల్పదాసు చంద్రమౌళి, తుమ్మ ప్రభాకర్, బాసని సాయికృష్ణ పాల్గొన్నారు.

వేలేరు : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోమి.. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..స్వరాష్ట్ర సాధనలో ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్‌ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ హేమ నాయక్, ఏఆర్‌ఐ కృపావతి, జీపీఓలు రవితేజ, ఉపేందర్, కిరణ్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు



పరకాల: బతుకమ్మ సంబురాల్లో మున్సిపల్ కమిషనర్ సుష్మ, మహిళలు



వేలేరు: బతుకమ్మలతో వైద్య సిబ్బంది

పరకాల : బతుకమ్మ పండుగ సందర్భంగా పరకాల మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో శనివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు.

పీహెచ్‌సీలో..

వేలేరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వైద్య సిబ్బంది బతుకమ్మలు పేర్చి ఆస్పత్రి ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి మేఘన, ఆయుర్వేద డాక్టర్ మమత, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో..

దామెర : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మలను తయారుచేసి ఆడిపాడి ఆనందంగా గడిపారు. ఏఎన్‌ఎంలు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

వేలేరు : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఒకటి, రెండ్రోజుల్లో విడుదల కానుండటంతో పల్లెల్లో ఎన్నికల సందడి నెలకొంది. రిజర్వేషన్లపై ఉత్కంఠ వీడటంతో జెడ్పీటీసీ, ఎంపీటీసీలుగా పోటీ చేయాలనుకునే నాయకులు ఇప్పటికే ప్రజలతో సన్నిహితంగా ఉంటూ పలకరింపులు, పరామర్శలు చేస్తు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా సిద్ధం చేసి ఆయా గ్రామ పంచాయతీల్లో, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించారు. రిజర్వేషన్లు కూడా ఖరారు కావడంతో ఎ న్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే తరువాయి.

కాగా గతంలో వేలేరు మండలంలో ఉన్న కన్నారం గ్రామాన్ని అక్కన్నపేట మండలంలో, ఎర్రబెల్లి గ్రామాన్ని భీమదేవరపల్లి మండలంలో కలుపగా ఓటర్ లిస్ట్‌లు కూడా ఆయా మండలాల పరిధిలోకే వెళ్లాయి. దీంతో మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో 6 ఎంపీటీసీలు ఉన్నాయి. జెడ్పీటీసీ స్థానం జనరల్ మహిళా, ఎంపీపీ జనరల్ మహిళాగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

కమలాపూర్ : కమలాపూర్ మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎంపీడీఓ గుండె బాబు శనివారం తెలిపారు. కమలాపూర్ జెడ్పీటీసీ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కాగా ఎంపీపీ స్థానం బీసీ జనరల్‌కు రిజర్వ్ అయింది. మండలంలోని మొత్తం 18 ఎంపీటీసీ స్థానాలతో పాటు 24 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎంపీడీఓ తెలిపారు. కమలాపూర్ మండలంలోని ఎంపీటీసీ స్థానాలు ఇలా.. అంబాల (ఎస్సీ మహిళ), గూడూరు (ఎస్సీ జనరల్), మాధన్నపేట (ఎస్సీ మహిళ), ఉప్పల్–1(బీసీ మహిళ), ఉప్పల్–2 (ఎస్సీ జనరల్), భీంపల్లి (బీసీ మహిళ), కానిపర్తి (బీసీ జనరల్), కన్నూరు (బీసీ మహిళ), మర్రిపల్లిగూడెం (బీసీ జనరల్), శనిగరం (బీసీ జనరల్), శ్రీరాములపల్లి (బీసీ జనరల్), వంగపల్లి (బీసీ మహిళ), గుండేడు (జనరల్), కమలాపూర్ –1,2 (జనరల్), కమలాపూర్–3, పంగిడిపల్లి, వెంకటేశ్వర్లపల్లి (జనరల్ మహిళ)కు కేటాయించారు. అలాగే గ్రామ పంచాయతీలకు కేటాయించిన రిజర్వేషన్లు ఇలా.. అంబాల (ఎస్సీ మహిళ), గూడూరు (ఎస్సీ మహిళ), మర్రిపల్లి (ఎస్సీ జనరల్), నేరెళ్ల (ఎస్సీ జనరల్), ఉప్పల్(ఎస్సీ జనరల్), భీంపల్లి (బీసీ జనరల్), దేశరాజుపల్లి (బీసీ మహిళ), గూనిపర్తి (బీసీ మహిళ), కమలాపూర్ (బీసీ జనరల్), లక్ష్మీపూర్ (బీసీ జనరల్), మాధన్నపేట (బీసీ జనరల్), మర్రిపల్లిగూడెం (బీసీ మహిళ), శంభునిపల్లి (బీసీ మహిళ), శనిగరం (బీసీ జనరల్), శ్రీరాములపల్లి (బీసీ మహిళ), గుండేడు (జనరల్), గోపాల్‌పూర్, కానిపర్తి, కన్నూరు, పంగిడిపల్లి (జనరల్ మహిళ), కొత్తపల్లి, ఉప్పలపల్లి, వంగపల్లి, వెంకటేశ్వర్లపల్లి జనరల్ కేటాయించారు.

ఐనవోలు..

ఐనవోలు : మండలంలోని 17 గ్రామాల సర్పంచ్‌లు, 13 మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ నర్మద అధికారికంగా ప్రకటించారు. ఎంపీపీ (ఎస్సీ, జనరల్), జెడ్పీటీసీ (ఎస్సీ, జనరల్) రిజర్వేషన్ ఖరారయ్యాయి. ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు వివరాలు.. నందనం (ఎస్సీ, జనరల్), వనమాల కనపర్తి (ఎస్సీ, జనరల్), గర్మిళ్లపెల్లి(బీసీ, జనరల్), కక్కిరాలపల్లి (బీసీ, మహిళ), కొండపర్తి (బీసీ, మహిళ), ముల్కలగూడెం (బీసీ, జనరల్), పంథిని (బీసీ, మహిళ), రాంనగర్ (బీసీ, జనరల్), ఐనవోలు–1(జనరల్), ఐనవోలు–2 (ఎస్సీ, మహిళ), ఒంటిమామిడిపల్లి (జనరల్ మహిళ), పున్నేలు (జనరల్ మహిళ), వెంకటాపూర్ (జనరల్) కేటాయించారు. 17 గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా. గర్మిళ్లపెల్లి (ఎస్సీ, జనరల్), పెరుమాండ్ల గూడెం(ఎస్సీ, మహిళ), రాంనగర్ (ఎస్సీ, మహిళ), వనమాల కనపర్తి(ఎస్సీ, జనరల్), వెంకటాపూర్ (ఎస్సీ, జనరల్), ఐనవోలు (బీసీ, మహిళ), కక్కిరాలపల్లి (బీసీ, జనరల్), లింగమోరి గూడెం(బీసీ, మహిళ), నందనం (బీసీ, జనరల్), ఒంటిమామిడిపల్లి(బీసీ, మహిళ), పంథిని (బీసీ, జనరల్), పున్నేలు (బీసీ, జనరల్), కొండపర్తి (జనరల్), ముల్కలగూడెం(జనరల్, మహిళ), నర్సింహులగూడెం (జనరల్), రెడ్డిపాలెం (జనరల్, మహిళ), ఉడుతగూడెం (జనరల్) రిజర్వ్ చేశారు.

స్థానిక రిజర్వేషన్లు ఇవే...

ఆత్మకూరు: మండలంలోని స్థానిక ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు శనివారం ఖరారయ్యాయి. ఎంపీపీ(బీసీ జనరల్), జెడ్పీటీసీ (బీసీ జనరల్), సర్పంచ్ రిజర్వేషన్లు.. ఆత్మకూరు (బీసీ మహిళ), తిరుమలగిరి (ఓసీ మహిళ), కటాక్షపూర్ (బీసీ జనరల్), హౌజుబుజుర్గు(ఓసీ జనరల్), నీరుకుళ్ల(బీసీ మహిళ), పెంచికలపేట (ఎస్సీ జనరల్), కామారం (బీసీ మహిళ), చౌళ్లపల్లి(బీసీ జనరల్), పెద్దాపూర్ (ఎస్సీ జనరల్), లింగమడుగుపల్లె(ఓసీ జనరల్), అక్కంపేట(బీసీ జనరల్), నాగయ్యపల్లె (ఓసీ జనరల్), అగ్రంపహాడ్ (బీసీ జనరల్), గుడెప్పాడ్ (ఎస్సీ మహిళ), కొత్తగట్టు(ఎస్సీ మహిళ), మలక్పేట (ఓసీ మహిళ.. ఎంపీటీసీ రిజర్వేషన్ స్థానాలు.. ఆత్మకూరు–1(బీసీ మహిళ), ఆత్మకూరు–2(బీసీ జనరల్), కటాక్షపూర్ (ఓసీ జనరల్), నీరుకుళ్ల(ఓసీ జనరల్), పెంచికలపేట(బీసీ జనరల్), చౌళ్లపల్లి(ఎస్సీ జనరల్), పెద్దాపూర్(ఓసీ మహిళ), అక్కంపేట (ఎస్సీ మహిళ), గుడెప్పాడ్ (బీసీ మహిళ)లకు కేటాయించారు.

సంక్షిప్త సమాచారం

పీచర సబ్‌స్టేషన్ పరిశీలన

వేలేరు: పీచర గ్రామంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల తీరును పరిశీలించారు. మల్లారం, పీచర, చిల్పూరు పరిధిలోని 33 కేవీ ఫీడర్లను పర్యవేక్షించారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అంతరాయం లేకుండా అధికారులు విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ పి.మధుసూదన్ రావు, జనగామ ఎస్ఈ టి.వేణుమాధవ్, ఏడీఈలు రాజేశ్వర్‌రావు, ఏడీఈ కన్‌స్ట్రక్షన్ కిరణ్‌కుమార్, ఏఈ కుమారస్వామి, వాలునాయక్ పాల్గొన్నారు.

చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా వేడుకలు

శాయంపేట : మండల కేంద్రంలోని సీఎస్ఐ ఎపెన్నియల్ చర్చిలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా 79 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ డి.అనిల్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన స్వీట్లు పంపిణీ చేశారు. ప్రవళిక, పౌలు, మారెపల్లి బాబు, మణిమాల, ప్రభాకర్, మనోజ్, వర్షిత్ సౌందర్య, ప్రజ్వల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

శాయంపేట : మండలంలోని మాందారిపేట శివారులో పెద్దమ్మ కుంటలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు బహుజన సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారెపెల్లి విజయ్ కుమార్ వినతిపత్రం సమర్పించారు, అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ శివారులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పెద్దమ్మకుంటలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

దామెర : వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. దామెర మండల గ్రామపరిపాలన అధికారులు శనివారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా పనిచేయాలని అన్నారు. తహసీల్దార్ జ్యోతిలక్ష్మీదేవి, ఆర్‌ఐ సంపత్, జీపీఓలు సురేష్, భీష్మ, హరిప్రసాద్, రాజయ్య, సంతోష్, ప్రశాంత్, విజేందర్, చంద్రమోహన్ ఉన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ధర్మసాగర్ : స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీడీఓ అనిల్ కుమార్ అధ్యక్షతన శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ రాంధన్, మాస్టర్ ట్రెయినర్స్ సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పృథ్వీరాజ్, శ్రీపాల్ రెడ్డి, దయాకర్, రాష్ట్ర మాస్టర్ ట్రెయినర్లు భాస్కర్ రెడ్డి, తిరుపతి హాజరై ఆర్ఓ, పీఓలకు ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు.

డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

కమలాపూర్: డిజిటల్ అక్షరాస్యతపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని వరంగల్ నిట్ యూబీఏ చైర్మన్ ప్రొఫెసర్ సరెల్ల వెంకటేశ్వర్ రావు సూచించారు. నిట్ దత్తత గ్రామం శంభునిపల్లిలో శనివారం సేవా పర్వ్–2025 అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి డిజిటల్ అక్షరాస్యత, ఉన్నత విద్యకు అవకాశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నిట్ ప్రొఫెసర్లు ఎం.హీరాలాల్, కోలా ఆనంద్ కిశోర్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సహస్రరెడ్డి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.